JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

అక్టోబర్ 2025



నీ పట్టణపు కాపలాదారు నువ్వు; అందువలన ఆత్మలో

# వేడిగాఉండు



# ప్రధానద్వారము

**నాకు ప్రియమైన యవ్వనస్థులార,**
**యేసు క్రీస్తు నామములో నా యొక్క శుభాకాంక్షలు!**

మీరు దేవుని దృష్టియందు మిక్కిలి ప్రత్యేకమైనవారు. దేవుడు మిమ్మల్ని అమితంగా ప్రేమించుచున్నారు. పలువురు దేవునికొరకు దృఢసంకల్పముతో పనిచేయుటను చూసి దేవునిని స్తుతించుచున్నాను. కాని యవ్వనస్థులైన మీరు పౌలు చెప్తున్నట్లుగా ఆత్మలో జ్వాల కలిగినవారుగా ఉండవలెను.

గడచిన రోజులలో తమిళనాడులో పలురాష్ట్రాలలో యవ్వనస్థుల సైన్యము లేచి ప్రభువు కొరకు సంకల్పించుచున్నందువలన, దానియేలుగా తమ్మును అప్పగించుకొని తిరిగి వెళ్ళుటను చూసి నా దేవునిని స్తుతించుచున్నాను. దేవుడు వాగ్దానము చేసినట్లుగానే అక్కడక్కడ యవ్వనస్థులు సైన్యముగా వినియోగించబడుచున్నారు.

లేచిన మీరు, ఏకాగ్రతతో, చక్కగా మీ విశ్వాస జీవితములో విజయవంతముగా పరుగెత్తవలెను. ఆత్మలో ప్రారంభించిన పలువురు, మాంసములో ముగించారు. కాని అంత్యకాల సైనికులైన మీరు ఏలీయా ఆత్మ కలిగినవారు. ఏలీయా ఆత్మలో నిప్పు కలిగియుండి, ఆహాబు ముందుగా నిలబడి, నా మాట చొప్పున వర్షము కురవదు, మంచు కురియదు అని ధృఢముగా చెప్పిన దేవుని మనుష్యుడు. నేడు నా దేవునికొరకు జ్వాలతో లేచే కొందరు యవ్వనస్థుల సైన్యము అవసరము, ఇశ్రాయేలు దేవుడే నిజమైన దేవుడు అని నిరూపించే ఏలీయాలు లేవవలెను!

లేఖనములో దేవునిని తృణీకరించి వెన్ను చూపించిన ఇశ్రాయేలు పాలకులకు, ఆకాశమునుంచి నిప్పును రప్పింపజేసి, దేవునికి ముందుగా సాష్టాంగ పడే జనముగా మారుమనస్సు పొందుటకు సువార్త పరిచర్యను చేసినవారే ఏలీయా!

ఇక మీ సువార్త పరిచర్యలో "ప్రభువే దేవుడు" అని ఆది అపోస్తలులవలె నింపబడి పరిచర్యను అద్భుతములతోను సూచనలతోను చెయ్యవలెను. అలా దేవుడు మిమ్మల్ని వినియోగించవలెనంటే ఎల్లప్పుడు మీరు ఆత్మలో రగల్చబడినవారివలె ఉండవలెను, దేవుడే మీ ప్రతియొక్కరిని అంత్యకాల ఏలీయాలవలె లేవనెత్తి వినియోగించును!

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# 400 ఆటంకములు ఒక లక్ష్యము!






ప్రియమైన యవ్వన సహోదరులకు, నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! విద్య, క్రీడ లేదా మనము చేసే వ్యాపారములు ఏదైనను అందులో విజయము పొందుకొనవలెను, జీవితములో మూడే కావలెను అనేదే మనందరివద్ద ఉండే సాధారణమైన కోరిక.

అయితే ఓటమి లేదంటే ఏదో ఒక స్థలములో నిరాకరణ కలిగేటప్పుడు, విజయమును పొందుకొనవలెను అనే కోరిక ఉండే స్థలము తెలియకుండా పోవుచున్నది. దీనిని చదివే మీరు ఈ పరిస్థితిలో ఉండినట్లయితే, ఇది మీకొరకైన పుట.

ఉత్తరప్రదేశములో కాశియాపా నగరములో జన్మించిన ఒక చిన్నవాడు, ఒక రోజు ప్రపంచములో ఎక్కువ జీతము తీసుకునే వ్యక్తిగా మారును అని ఎవ్వరు తలంచియుండరు. ఆ చిన్నవాడే నికేష్ అరోరా. ఇతని యొక్క తండ్రిగారు వైమానికదళములో అధికారియైనందువలన, చాలా నియంత్రణతో పెంచబడ్డారు. చదువులో మిక్కిలి చక్కని విద్యార్థిగా వెలుగొందారు. IIT -BHUలో ఎలక్ట్రానిక్ విభాగములో పట్టాను పొందుకున్నారు. తన యొక్క శాఖలో విజయమును పొందుకొనవలెను అని కలను నెరవేర్చుకొనుటకు అమెరికా వెళ్ళి MBA మరియు న్యాయశాఖలో పై చదువులు చదివారు. చదివి ముగించిన వెంటనే ఉద్యోగము, పదోన్నతి, పేరు ప్రఖ్యాతులు అని వెళ్లవలెను అనే తలంపు అందరి వద్దను ఉంటుంది. అదే విధంగా అరోరాకు కూడ ఉండేది. కాని ఆయన ఎదురు చూసిన విజయము తృటిలో లభించలేదు. తన యొక్క కళ ఉద్యోగమును పొందుకొనుటకు ప్రయత్నము చేసినప్పుడు, 400 సార్లు ఆయన యొక్క ఉద్యోగ దరఖాస్తు పత్రము తృణీకరించబడినది. ఇన్ని సార్లు తృణీకరించబడినందువలన అరోరా, ఇదే ముగింపు అని ప్రయత్నమును వదిలివేసి సొమ్మసిల్లిపోకుండ, దీనిని ప్రారంభముగా తీసుకున్నారు. చివరిలో Fidelity Investmentsలో vice president పదవి లభించింది. తరువాత ఆయన సామర్థ్యమును Google సంస్థ చూసి EMEA ప్రాంతీయ నాయకునిగా, తరువాత Chief Business Officerగా ఇతనిని హెచ్చించింది.

తరువాత Soft Bank Groupలో President మరియు CEOగా జతచేరారు. 2018లో Palo Alto Networks సంస్థలో CEO మరియు నాయకునిగా బాధ్యతలు చేపట్టారు. CEO మరియు నాయకునిగా పేరు పొందుకొన్నారు. ప్రపంచ స్థాయిలో వ్యాపార రంగములో ప్రత్యేకమైన వ్యక్తిగా వెలుగొందారు. 2023లో ఇతను పొందుకొనిన జీతము $151.4 మిల్లియన్. ఇది అతనిని అమెరికాలో అతనిని ఎక్కువగా జీతము పొందుకొనిన CEOలలో ఒకరిగా చేర్చింది.

**దీనిని చదువుచున్న స్నేహితుల్లారా! 400 సార్లు తృణీకరణ కలిగినను, ప్రతిసారి లేచి, మరలా తన యొక్క కలకొరకు పోరాడినందువలన మాత్రమే, అరోరా విజయమును చూశారు. అదే విధంగా నిరాకరణ లేదా ఓటమి అనేది ముగింపు కాదు; అది విజయమును చూచుటకు సిద్ధపరచును ఒక పాఠము నేర్చుకొనవచ్చును, మనము కూడా విజయవంతులమే!**



# నిజమైన ప్రేమ హెచ్చించినది!



ఏరల్ తాలుకాలో గల ఒక గ్రామములో ఉండే సహోదరి గ్రేస్లిన్ యొక్క ఇంటికి ఉదయమున వెళ్ళినప్పుడు, గ్రామ ప్రజలు ప్రేమతో ఆహ్వానించి, గ్రేస్లిన్ యొక్క ఇంటికి తీసుకొని వెళ్ళారు. గ్రామములో సాంప్రదాయ ఆతిథ్యమును స్వీకరించాము, పెద్ద గ్లాసులో వేడి వేడి కాఫీతో మమ్మల్ని ఆహ్వానించిన గ్రేస్లిన్ మాత్రము ఆమె యొక్క కుటుంబీకుల మొహమంతా సంతోషముతో వికసించింది. ఆ వెచ్చదనమును ప్రేమను మేము రుచిచూస్తూనే, వారితో ఒక అద్భుతమైన భేటీని రూపొందించాం. ఆ భేటీ మీ యొక్క విశ్వాసమును బలపరచే విధంగా వివరించదలచాము. ఈ సాక్ష్యము ద్వారా ప్రభువు మిమ్మల్ని ముట్టును అంటే, మాకు తెలియజేయుటకు మరవకండి!

## మీ యొక్క కుటుంబము మరియు మీ గురించి కొంచెం చెప్పండి?

నేను తూత్తుకుడి జిల్లా ఏరల్ తాలుకాలో గల ఒక గ్రామములో పుట్టి పెరిగాను. నేను ఒక క్రైస్తవ కుటుంబములో జన్మించినను, నామ మాత్రపు క్రైస్తవురాలిగానే జీవించాను. 2019వ సంవత్సరము నా హై స్కూలు చదువును ముగించాను. అంతవరకు నాకు యేసయ్యకు ఎటువంటి సంబంధము లేదు. నేను క్రైస్తవ కుటుంబములో జన్మించినను. నా మనసుకు నచ్చినట్లే జీవించాను. నాకు ఒక అక్క ఉన్నారు. నేను మా అమ్మ మరియు నాన్నగారితో జీవించుచున్నాను. నాకు అక్కగారి యొక్క ప్రేమ లభించినను, అన్న ఉంటే బాగుండునే అని కోరిక ఎల్లప్పుడు నాలో ఉండేది. అన్న అనే బంధం నాకు బాగా నచ్చుతుంది. అందువలన నా బంధువులలో గల అన్నలను నా స్వంత





## ఇక మీదట నాకు ఈ లోక ప్రేమ అనవసరము, మీరు నాకు చాలును!

అన్నవలె, నాకు ఎప్పుడు సహాయకరంగా ఉంటారు అని తలంచి మిక్కిలి ప్రేమించాను. కాని నేను +2 చదువుచున్నపుడే, ఆ నమ్మకమంతా తుత్తునియలయ్యింది. వారు మాట్లాడిన మాటలంతా నా హృదయమును నుజ్జునుజ్జు చేసింది. అందరి యొక్క ప్రేమ అంతా అబద్ధము అని అప్పుడే నేను అర్థం చేసుకొనుటకు సాధ్యపడింది.

### మీరు అన్నలాగ ప్రేమించిన వారు మిమ్మల్ని గాయపరచారు... ఆ గాయమును ఆర్పుటకు వేరే బంధము లభించినదా?

నేను మిక్కిలి గాయపరచబడినప్పుడే, ప్రభువు వద్దకు వెళ్ళి, "అన్నగా నేను ప్రేమించిన వారు నన్ను గాయపరచారు" అని మిక్కిలి ఏడ్చాను. "యేసయ్య వద్ద ఈ ప్రపంచమే మాయ, మనుష్యులు ఆదాయము కొరకే ప్రేమించుచున్నారు. కాని నిజమైన ప్రేమనిచ్చి కూడా మిమ్మల్ని నేను మరచిపోయాను. ఇక మీదట నాకు ఈ లోక ప్రేమ అనవసరము, మీరు నాకు చాలును" అని అప్పగించి ప్రార్థించాను. నేను చేసిన పాపములను యేసు నాకు జ్ఞాపక పరచి అప్పగించుకొని ప్రార్థించుటకు సహాయము చేశారు. "ఇన్ని సంవత్సరములు వృద్ధా చేశాను" అని నేను పాపమును పూర్తిగా ఒప్పుకొని ప్రార్థించి, మే 19, 2019వ తేదీన యేసయ్యను నా స్వంత రక్షకునిగా అంగీకరించి, నా జీవితము మొత్తముగా ఆయనకొరకు అప్పగించుకొన్నాను. ఆ రోజే నేను రక్షించబడ్డాను. నాడు మొదలుకొని నాకు ఒక అన్నగా యేసు ఉండి నడిపించుచున్నారు.

### సూపర్... యేసయ్యను స్వంత రక్షకునిగా అంగీకరించారు... దాని తరువాత యేసయ్యతో మీ సంబంధము ఎలా ఉండినది?

అంతవరకు నా ప్రార్థన సమయము 5 నిమిషముగా ఉండేది. దేశముకొరకు, నశించిపోవుచున్న ప్రజలకొరకు, ఉజ్జీవముకొరకు ప్రార్థించవలెను అని నాకు తెలియదు. అప్పుడే lockdown వచ్చింది. ప్రార్థించుదాం రండి కార్యక్రమము ద్వారా, ఎలా ప్రార్థించవలెను అనేదానిని నేర్చుకున్నాను. అప్పటినుంచి నా ప్రార్థన సమయము ఎక్కువయ్యింది. నాకు అభిషేకం పొందుకొనవలెనన్న కోరిక ఉండేది. అందువలన దానికొరకు ప్రార్థనను కొనసాగించి ప్రార్థించుచున్నాను. నేను రక్షించబడిన తరువాత లేఖనమును చదువుటకు ధ్యానించుటకు ప్రారంభించుచున్నాను. దేవుని యొక్క వాక్యము చదివేకొలది, నేను ఎలా జీవించవలెను. ఎలా జీవించకూడదు అనేదానిని నేర్చుకున్నాను. లేఖనమును చదివేకొలది దాని మీద మిక్కిలి శ్రద్ధ కలిగినది.

నేను దిగులుతో ఉండినప్పుడు, నా కన్నీటిని తుడిచినది లేఖనమే. నేను యేసయ్యను ప్రేమను ఎక్కువగా ఆస్వాదించుటకు ప్రారంభించాను.

### సరే... ప్రార్థించుటకు నేర్చుకొని యేసయ్యను ఎక్కువగా ఎరుగుటకు ప్రారంభించారు... మీరు శ్రద్ధతో కోరుకొనిన అభిషేకము పొందుకొన్నారా?

అవును. Igniters Campలో కలుసుకొన్నప్పుడు, ప్రభువు నన్ను అభిషేకించారు. అన్యభాషను అనుగ్రహించి, యుద్ధ అభిషేకముచేతను సువార్త అభిషేకముచేతను నింపారు. కరోనా కాలములో నేను ఎక్కువ సమయము గడిపాను. మిక్కిలి సంతోషముగాను ఉల్లాసముగాను ఉండేదానిని. నేను దేవునితోను, ఆయన నాతో మాట్లాడే అనుభవముతో నాకు మిక్కిలి అభిషేకమును అనుగ్రహించి.



యేసయ్యను అంగీకరించాను తరువాత నా పాప స్వభావములు మార్చబడి, క్రొత్త మనిషిగా మారాను.

### సూపర్... ప్రభువు మిమ్మల్ని అభిషేకించారు...! 12వ తరగతితో మీరు చదువును ముగించివేశారా?

లేదు... 12వ తరగతి చదివి ముగించి NEET చదువ వలెను అని ప్రయత్నించి లభించలేదు. Nursing చదువుటకు ప్రయత్నించి దానికి కూడా ఎక్కువ ఫీజ్ చెల్లించవలెను అందువలన దానికి కూడా పోలేదు. నేను ఏమి చదవవలెను అని ప్రార్థించుచున్నప్పుడు. ఆగష్టు నెల వచ్చినప్పుడే నాలో ఒక భయం కలిగినది. ఒక సంవత్సరం వృద్ధాచేసామేమో అని తలంచి, మా ఊరిలో గల కళాశాలలో B.Sc., Maths తీసుకొని చదువుదాము అని అడిగినప్పుడు, అడ్మిషన్ ముగిసినది అని చెప్పారు. అదే కళాశాలలో Engineeringలో 2 సీట్ ఉన్నట్లు చెప్పారు. Fees ఎంత అని అడిగినప్పుడు ఒక సంవత్సరమునకు 30,000 రూపాయలు కట్టవలెను, ఇది కాకుండా బస్సు fees అని చెప్పారు.

నా ఇంట్లో నాన్నగారు మాత్రమే ఉద్యోగమునకు వెళ్ళి సంపాదించడము వలన ఎలా ఇంత ఫీజు చెల్లించుటకు సాధ్యమవును అని, “యేసయ్య మేము ఇంత ఫీజు చెల్లించుటకు సాధ్యపడదు” అని చెప్పి ఏడ్చుచున్నాను. నేను ప్రార్థించలేదు. 4 సంవత్సరమునకు చాలా డబ్బులు ఖర్చు అవుతుందే అని యేసయ్య వద్ద మాట్లాడుతూనే ఉన్నాను.

ఆ సమయములో కళాశాలనుంచి ఫోన్ వచ్చింది. మీరు 500కన్నా ఎక్కువ మార్కులు సాధించినందువలన. ఎటువంటి ఫీజు చెల్లించాల్సినవసరం లేదు. కేవలం బస్సు fees మాత్రం చెల్లిస్తే చాలును. వెంటనే కళాశాలకు వచ్చి చేరండి అని చెప్పారు.

నా సంతోషమునకు హద్దే లేదు. నేను అడ్మిషనుకు వెళ్ళేటప్పుడు, principal మేడమ్ నా యొక్క mark sheetను చూశారు. అప్పుడు ఏమి మాట్లాడలేదు. కాని నేను యేసయ్యవద్ద చెప్పి ముగించే లోపల నా అవసరతను తెలుసుకొని నాకు అన్న ఉండి చేసేదానికన్నా మిక్కిలి చక్కగా చేసి నా చదువును చదువుటకు దేవుడు సహాయము చేశారు.




### హల్లేలూయా...! ఎంత పెద్ద ఆశ్చర్యం...! ప్రభువు ఇంత పెద్ద అద్భుతము చేసిన తరువాత మీ చదువు ఎలా కొనసాగింది?

నేను తమిళ్ medium చదివేసి వెళ్ళాను. BE చదువుటకు కళాశాలలో చేరినప్పుడు నాకు ఆంగ్లము చాలా కష్టము ఉండేది. నేను ప్రభువు వద్ద జ్ఞానమును అడిగినప్పుడు, సొలొమోనుకు అనుగ్రహించిన జ్ఞానమునను‌గ్రహిస్తాను అని వాగ్దానము చేశారు. అదేవిధంగా ప్రభువు నాకు జ్ఞానమును అనుగ్రహించి. అనేక Medals మరియు shields సాధించుటకు సహాయము చేశారు. Departmentలో 2nd rank సాధించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. చివరి సెమిస్టరులో Project చేయుటకు. నన్ను Team leaderగ నియమించారు. నాకు ఏమి చెయ్యవలెను అని ధైర్యము లేదు. ప్రభువు వద్ద అడిగి ప్రార్థించినప్పుడు అద్భుతముగా నన్ను నడిపించి. Best Paper Presentation అనే Award సాధించుటకు దేవుడు నాకు సహకరించారు. ఓటమిని మాత్రమే చూసిన నాకు ఆయనను పట్టుకొన్నప్పుడు దేవుడు పలు విజయములను అనుగ్రహించి హెచ్చింపజేశారు.




### సరే... దేవుడు మీకు చదువులో సాధించుటకు సహాయము చేసియున్నారు... ఎన్నో అద్భుతములను చేసియున్నారు...

## ఇంత మేలు చేసిన దేవునికొరకు మీరు ఏమి చేశారు?

Igniters campకు వెళ్ళినప్పుడు అందరు పరిచర్య చెయ్యవలెను అని చెప్పారు. అంతేగాక, ఆ శిబిరములో దేవుడు నాకు సువార్త అభిషేకమును అనుగ్రహించారు. చదువుచున్నప్పుడే పరిచర్య చెయ్యవచ్చును అనేదానిని మోహన్ uncle నేర్పించారు. నాకు సువార్త ప్రకటించాలి అనే కోరిక భారము ఉండేది. కాని యుద్ధం (సాతానుతో) కాబట్టి, సువార్త ప్రకటించుటకు ధైర్యము లేదు. నేను సమస్తము కొరకు మిక్కిలి భయపడేదానిని. కాని ప్రభువు నన్ను దానికొరకు రూపొందించి అలవరచెను. నాకు సువార్త ప్రకటించుటకు బయట వెళ్ళుటకు భయముగా ఉండినందువలన. ప్రభువు నా మొబైల్ ఫోను ద్వారా సువార్త ప్రకటించుటకు సహాయము చేశారు. ప్రతిరోజు ఉదయమున నా యొక్క వ్యక్తిగత ప్రార్థనలో ప్రభువు నాతో మాట్లాడే వాక్యమును నా యొక్క వాట్సప్ Statusలో ఉంచి, “యేసయ్య నేను పెట్టే ఈ వాక్యమును చూసి ఒక్క ఆత్మయైన రక్షించబడవలెను” అని ప్రార్థించేదనిని. దాని ఫలితముగా నాకు తమిళ్ అధ్యాపకురాలు ఈ వాక్యములను చదివి యేసయ్యను అంగీకరించారు. అదే విధంగా ప్రభువును ఎరుగని నా స్నేహితులు ఈ వాక్యము నాతో మాట్లాడించి అని చెప్పేవారు. దీని ద్వారా సువార్త ప్రకటించుచు వచ్చాను. దాని తరువాత బృందముగా వెళ్లి మేము సువార్తను ప్రకటించుచున్నాము. దీని నిమిత్తము ప్రభువు నా యొక్క ఆత్మీయ జీవితమును మాత్రమే కాదు. లోక పరముగాను ఆశీర్వదించియున్నారు.



## యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుకున్నారు?

యవ్వనస్థులైన మీరు అందరివద్ద ప్రేమను చూపండి. కాని ఎవ్వరిని నమ్మకండి. యేసయ్య మాత్రము ఎన్నటికి నమ్మతగినవాడు. మీకు అమ్మా, నాన్నా, స్నేహితులు కూడ లేకుండా ఉండవచ్చును. కాని ప్రభువు మీకు తల్లిగా తండ్రిగా, స్నేహితునిగా సమస్తముగా ఉండును అనేదాంట్లో ఎటువంటి సందేహములేదు. ఎటువంటి పాపముగా ఉండినను, యేసయ్య వద్ద వచ్చేటప్పుడు ఆయన మిమ్మల్ని పరిశుద్ధపరచును. ఎటువంటి విషయమైనను, మొదటగా ప్రభువు వద్ద చెప్పి ప్రార్థన చెయ్యండి. లేఖనమును ప్రేమించండి. లేఖనమును చదువుటను ఆపివేయకండి. లేఖనము మిమ్మల్ని సరైన మార్గములో నడిపించును.

**ప్రియమైన యవ్వనస్థులారా! అందరు యేస్సయను అమ్మగా నాన్నగా అంగీకరిస్తారు. కాని సహోదరి గ్రేస్లిన్ గారు యేసయ్యను తమ యొక్క అన్నగానే సమస్త విషయములోను ఉంచుకొనియున్నారు. ఒక వేళ మీరు కూడ మీరు కోరుకునే బంధము నాకు లేదే అని చింతించకండి. యేసయ్య మీకు సమస్త విషయములోను సహాయము చేసే అన్నగా ఉండును. ఆయనను ఎల్లప్పుడు మీకు ముందుగా నిలుపుకొనండి. ఆయన మీ కుడు పార్శ్వమున ఉండేటప్పుడు మీరు కదిలించబడరు!**



# లేచి ప్రకాశించు!



ప్రతినెల తమ యొక్క మాటలచేత మిమ్మల్ని బలపరచి ధైర్యపరచుచున్న దేవుడు. ఈ నెల మిమ్మల్ని చూసి "నా కుమారుడా (రై), నీ వెలుగు వచ్చింది! నా వెలుగును నేను నీకు అనుగ్రహించుచున్నాను!" అనే వాగ్దానమును అనుగ్రహించుచున్నారు. అదే సమయములో, "నీవు లేచి ప్రకాశించవలెను" అనే ఒక ఆజ్ఞ మీకు అనుగ్రహించుచున్నారు.

ప్రభువైన యేసు క్రీస్తు మధురమైన నామములో మీ అందరికి నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!



నేడు మనమందరము చీకటినిండిన పరిస్థితిలోనే జీవిస్తున్నాము. ప్రతిరోజు మరణములు! హత్యలు! రక్తము చిందించుట! యుద్ధములు! కరువులు! హత్యలు రోగములు అని, ఏ కాలములోను లేని స్థాయికి ఈ రోజులలో దేశములలో కీడైన విషయములు పెరుగుచున్నదానిని మనము చూడగలుగుచున్నాము.

అపవాది అనగా, సాతాను. తనకు సమయము కొంచెమే అని తెలిసికొని (ప్రకటన 12:12) అనేదానిని తెలుసుకొనినవాడై, భూమి మీద దిగి, మిక్కిలి కోపముతో మనుష్యకులమునకు వ్యతిరేకముగా పలురకాలైన కీడైన విషయములను చేయుచున్నాడు.

దేశమంతా ఉండే అంధకార క్రియలను వెలుగుతోనే జయించుటకు సాధ్యమవుతుంది. అందువల్లనే యేసు క్రీస్తు, **"నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెన"** (యోహాను 9:5). మరణకరమైన చీకటిలో ఉండేవారికి వెలుగును అనుగ్రహించుటకొరకు, వెలుగైన యేసు క్రీస్తు ఈ లోకమునకు వచ్చారు. నేడు ఆ వెలుగైన యేసయ్యను మీరు అంగీకరించినట్లయితే, మీ యొక్క అంధకారమైన జీవితము వెలుగుగా మారును. ఆ వెలుగు ద్వారా ఇతరుల మధ్యలో ప్రకాశించుటకు సాధ్యమవుతుంది" అని ప్రభువు చెప్పుచున్నారు.

**మనము ఎన్ని విధములుగా వెలుగునివ్వగలము?**


## 'సత్క్రియలు' అనే వెలుగు!

**"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి"** (మత్తయి 5:16) అని ప్రభువు చెప్పుచున్నారు.

మీ పట్టణములో, మీరు నివసించే స్థలములో, ఉద్యోగము చేసే స్థలములో, చదువుకునే స్థలములో, పరిచర్య చేసే స్థలములో, వృత్తి చేసే స్థలములో, మీ చుట్టు నివసించే ప్రజలు మీ యొక్క సత్క్రియలను చూడవలెను. మీరు సత్క్రియలు చేయుట ద్వారా ప్రకాశించెదరు అని ప్రభువు చెప్పుచున్నాడు (మత్తయి 5:16). అలా మీరు సత్క్రియలను చేసెటప్పుడు, ఆ స్థలములోనుండే చీకటి తొలగి, ఒక వెలుగు కలుగును. మీరు సత్క్రియల ద్వారా మీరు దానిని నెరవేర్చవలెను అని ప్రభువు కోరుచున్నాడు.



మీ యొక్క మంచి స్వభావములు మరియు మీరు చేసే సత్క్రియల ద్వారా, యేసుక్రీస్తు వెలుగు మీలో వచ్చుటకు స్థలమునిచ్చి, ఇతరుల మధ్యలో ప్రకాశించే ఒక జీవితమును మీరు జీవించవలెను. అప్పుడు మీ చుట్టు ఉండే చీకటి దానంతట అదే తొలగి పోవును అని ప్రభువు మీకు వాగ్దనము నిచ్చుచున్నారు.



## పరిశుద్ధాత్మయైన వెలుగు!

**“ప్రభువు వలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుటవలనను, మీరు సత్యమును నమ్ముటవలనను, రక్షణపొందుటకు...”** (2 థెస్స. 2:13) అని, ప్రభువు యొక్క వాక్యము చెప్పుచున్నది. ఒక ‘చిమ్ని’ దీపము వెలగాలంటే, దీపమును బాగా శుభ్రపరచవలెను, నూనె కుమ్మరిస్తేనే ఆ దీపము వెలుగును. ఇందులో, ‘నూనె’ అనే, పరిశుద్ధాత్మ చెప్పుచున్నది, వెలిగే దీపము, అది ఉండే స్థలములో ఎలా వెలుగునిచ్చుచున్నది, అదే విధంగా మీరు కూడా ఈ లోకములో వెలుగుగా ఉండవలెనంటే, ప్రతిరోజు వేకువజామున లేచి సిద్ధపడి, పరిశుద్ధాత్మలో నింపబడి ప్రార్థించవలెను. అలా ప్రార్థించేకొలది మీలో ప్రభువు కోరుకునే పరిశుద్ధత, శక్తి కలుగును. అప్పుడు మీరు వెలుగుగా మారి ప్రకాశించెదరు. మీ యొక్క మొహములో ఒక ప్రకాశము ఉండును, మీ మాట మరియు ప్రవర్తన అన్నింటిలో ఒక వెలుగు కలుగుటను మీ చుట్టు ఉండే ప్రజల ద్వారా చూచుటకు సాధ్యమవును. అలాగైతే, నూనె అయినటువంటి పరిశుద్ధాత్మ ప్రతిరోజు ఖచ్చితంగా నింపబడవలెను. ఒక వేళ మీరు పరిశుద్ధ ఆత్మయైన అభిషేకమును ఇంతవరకు పొందుకొనకుండా ఉండినట్లయితే, దానిని కోరుకొని, ప్రభువు వద్ద ప్రార్థించి పొందుకొనండి. అప్పుడు మీరు ఈ లోకమునకు వెలుగుగా ఉండెదరు!


## లేచి ప్రకాశించండి!

**“ఎవడును దీపము వెలిగించి, చాటుచోటునైనను కుంచముక్రిందనైనను పెట్టడు గాని, లోపలికి వచ్చువారికి వెలుగు కనబడుటకు దీపస్తంభముమీదనే పెట్టును.”** (లూకా 11:33) అని ప్రభువైన యేసుక్రీస్తు చెప్పుచున్నారు. మనము దీపమును శుభ్రపరచినట్లయితే మాత్రమే చాలదు. ఆ వెలుగును మండించి, దానిని కప్పియుంచకుండా, అది అందరికి వెలుగునిచ్చుటకు, దానిని సరైన స్థలములో ఉంచవలెను, అప్పుడే ఆ దీపము వెలుగును ఇచ్చును. అదే విధంగానే, నూనెయైనటువంటి పరిశుద్ధాత్ముడు మనలో కుమ్మరించబడి, ఆ నిప్పు మనలో మండించబడిన తరువాత, మనము దాచబడియుంచకుండ లేచి ప్రకాశించబడి, అందరికి వెలుగునివ్వవలెను. మీ యొక్క జీవితములో ఉండే కొన్ని బలహీనతలు, కొరతలననుసరించి, మీ వెలుగును మీరు దాచియుంచకూడదు. మీరు దీపస్తంబములో ఉండే దీపముగా ఉండి, ఇతరుల మధ్యలో లేచి ప్రకాశించవలెను. అనగా, ఒక దీపమును వెలిగించి, అది వెలుగునిచ్చుటకు దానికి తగిన దీపస్తంబము మీదనే దానిని ఉంచవలెను. అప్పుడే ఆ దీపము ప్రకాశించి, ఆ స్థలమునుంచి చీకటిని తొలగించును. అందువల్లనే ప్రభువు మిమ్మల్ని చూసి, “నా కుమారుడా(ర్తె), నీవు లేచి ప్రకాశించు! నీవు ప్రకాశించినట్లయితేనే, నీ ఇంటిలో, నీ వీధిలో, నీ పట్టణములో ఉండే సాతాను యొక్క సమస్త చీకటి తొలగును! నీకు వ్యతిరేకముగా పోరాడే సాతాను యొక్క సమస్త క్రియలు పూర్తిగా నశించబడుతుంది! అని మిమ్మల్ని ప్రోత్సహించుచున్నారు.

**నాకు ప్రియమైన కుమారుడా, కుమార్తె! వెలుగునిచ్చే యేసుక్రీస్తు నేడు మీ యొక్క జీవితములో వచ్చియున్నారు?**

**ఆయనను మీరు మీ హృదయములో అంగీకరించియున్నట్లయితే? కొంచెం ఆలోచించి చూడండి. ఒక వేళ మీరు ఆయనను అంగీకరించియుండినట్లయితే కూడా, మీ చుట్టు చీకటియైన ఏదైన చీకటి సూచన (మురికి) మిమ్మల్ని మూసి యున్నదా?**

**అలా ఏదైన ఉన్నట్లయితే, మొదటగా దానిని సరిచేయండి. అప్పుడు మీరు ఖచ్చితంగా లేచి ప్రకాశించగలరు..!**




# మత్తువలన మారిన జీవితము

నాకు 28 సంవత్సరములగుచున్నది. నేను 11వ తరగతి చదువుచున్నప్పుడు స్నేహితులతో కలిసి మత్తు ఆకులు సేవించుటకు అలవాటు పడ్డాను, కళాశాల చదువుచున్నప్పుడు ఇంకా ఎక్కువయి నేడు మత్తు బానిసగామారి, నా యొక్క జీవితమే ప్రశ్నార్ధకముగా ఉన్నది. నేను ఏ ఒక్క పనిని సక్రమంగా వెళ్ళుటకు సాధ్యపడలేదు, నా కుటుంబమే వెలివేశారు. ఎందుకనగా నేను నా స్నేహితులు కలిసి మత్తులో విచక్షణారహితంగా జగడాలు, మరియు మత్తువలన పలు విపత్తులను సృష్టించి, పలు కేసులు మా పేరు మీద ఉన్నది. ఇందువలన నా అక్కగారికి వరుడు రాకుండా ఆటంకముగా ఉన్నది. తమ్ముడు ఇలా ఉండేటప్పుడు ఎలా అమ్మాయిని తీసుకొనగలము అని అందరు తొలగి పోవుచున్నారు. నాకు ఒక చెల్లెలు కూడా ఉన్నది. కుటుంబము బాగా చితికి పోయియున్నది. నేను ఇందులోనుంచి బయటికి రావలెను అని తలంచినను, నా స్నేహితులు నన్ను బలవంతము చేయుచున్నారు. నేను బయటికి వచ్చుటకు కోరుచున్నాను; కాని నాకు సాధ్యపడలేదు. ఏమి చేసేది? **మైకేల్ – ఆవడి.**


ప్రియమైన తమ్ముడు మైకెల్, మీ యొక్క పరిస్థితి నాకు అర్ధమవుచున్నది. ఒక వైపు ఈ మత్తు అలవాటునుంచి బయటికి రాలేకపోవుట అనే వేదన. మరోవైపు నా వలన నా కుటుంబము, అక్కా మరియు చెల్లెలు భవిష్యత్తు ప్రభావితమవుచున్నై అని మనస్సులో చింత మిమ్మల్ని బాధించుచున్నది అనేదానిని నేను గ్రహించగలుగుచున్నాను. సరదాకి స్నేహితులతో కలిసి చేసుకున్న అలవాటు., నేడు ఎటువంటి స్థితికి విపరీతముగా మారియున్నది.

మైకెల్, ఎటువంటి పాపమునుంచి బయటికి వచ్చుటకు సాధ్యపడదు అని కాదు. ఇందులోనుంచి నేను బయటికి వచ్చుటకు సాధ్యపడును అని మీరు దృఢముగా నమ్మవలెను. మొదటగా మీరు ఒక విషయమును గ్రహించవలెను. తమ యొక్క స్నేహితుడు తప్పుడైన మార్గములో వెళ్ళేటప్పుడు, అందులోనుంచి బయటికి సరైన మార్గమునకు నడిపించేవాడు తన మంచి స్నేహితుడు. పాపమును చేయుటకు బలవంతము చేసేవారు మంచి స్నేహితులుకారు. మిమ్మల్ని తప్పు చేయుటకు బలవంతము చేసే స్నేహితులు. మీ యొక్క జీవితములో గల సమస్యలను కొంచెం కూడ మార్చుటకు సాధ్యపడదు. ఈ మత్తు అలవాటునుంచి బయటికి రావలెను అని మీరు కోరుచున్నారు. కాని కోరుకుంటే మాత్రము సరిపోదు; కోరికతో పాటు పట్టువదలనిప్రయత్నము కూడ చాలా అవసరము.

### మీ స్నేహితుల బలవంతము చేత మత్తు అలవాటును కొనసాగించినట్లయితే...

- మీరు ఉద్యోగమునకు వెళ్ళలేని పరిస్థితిలో రూపొందించుటతోపాటు, మీ యొక్క భవిష్యత్తు ఇంకా ఎక్కువగా ప్రభావితము కావచ్చును.
- ఈ మత్తు అలవాటు మిమ్మల్ని చెరశాలవరకు తీసుకొని వెళ్ళినది, దాని ద్వారా మీకు మిక్కిలి అవమానము ఏర్పడినది.

- దీని నిమిత్తము మీ కుటుంబ పరిస్థితి ఇంకా ఎక్కువగా ప్రభావితమయినది.
- మీ అక్కగారికి వరుడు రాకుండా ప్రభావితమయియున్నదానివలే, దీని నిమిత్తము మీ చెల్లెలి యొక్క జీవితము ప్రభావితమవును.
- అందువలన మీ సోదరీమణులకు మీ మీద ద్వేషము, చేదు కలుగును.
- ఈ మత్తు అలవాటువలన మీ ఆరోగ్యస్థితి ఎక్కువగా ప్రభావితమయి, అనవసరమైన మానసికవ్యధ మీకు కలుగును. అందువలన విరక్తితో తప్పుడైన నిర్ణయము తీసుకొనుటకు కూడ సాధ్యమగును.



## మీ స్నేహితుల మాట వినకుండా మత్తు అలవాటునుంచి బయటికి వచ్చినట్లయితే...

- ప్రశ్నార్థకంగా ఉండే మీ జీవిత స్థితి మారి, ఒక మంచి భవిష్యత్తు కలుగును.
- ఉద్యోగమునకు వెళ్ళి సంపాదించి ఉన్నత స్థితిని సాధించేటప్పుడు మీరు అవమానించబడిన స్థలములో తలయెత్తి జీవించవచ్చును. ఇంకా మీ మీద గౌరవము మర్యాద కలుగును.
- అక్కగారియొక్క వివాహ విషయము అనుకూలించుటకు వచ్చుటకు అవకాశము కలదు. చెల్లెలి యొక్క భవిష్యత్తు చిగురించును.
- ఇందువలన మీరు స్నేహితుల యొక్క ద్వేషమును సంపాదించగలరు. కాని మీ కుటుంబీకుల యొక్క ప్రేమ లభించును.
- నా కీడైన చర్యలవలన నా కుటుంబము ప్రభావితమవుచున్నదే" అని అపరాధభావము మారి, ప్రశాంతత, సంతోషము కలుగును.
- తలదించుకొనిన సమాజములో తల ఎత్తి నడుచుటకు సాధ్యమవును.

## ఈ బానిసత్వమునుంచి బయటికి వచ్చుటకు కొన్ని టిప్స్

- మొదటగా మీ యొక్క తప్పుడు స్నేహితుల సంబంధాలను తెంపివెయ్యండి. వారు మిమ్మల్ని సంప్రదించుటకు వీలులేకుండా వారిని block చెయ్యండి.
- ఏకాంతములో మత్తు పదార్థములు సేవించవలెను అనే తలంపు వచ్చును కాబట్టి, ఒంటరియైన సమయమును తగ్గించుటకు ప్రయత్నించవలెను.
- అవసరమైతే మీరు ఉండే ఊరిని వదిలి, వేరే ఊరికి వెళ్ళి క్రొత్త ప్రారంభమును ప్రారంభించండి. ఒక స్థాన మార్పు పెద్ద మార్పును ఇచ్చును.



- చీకటిని వెళ్ళు అంటే వెళ్లదు. బదులుగా వెలుగును తీసుకొని వచ్చినట్లయితే తనంతటా తానుగా వెళ్ళును.
- అదే విధంగా మత్తు పదార్థములను సేవించకూడదు అని దానినే తలంచుచుండకుండా, కుటుంబముతో సమయమును గడుపుట వంటి ఇతరవ విషయములయందు గడపవచ్చు. అది మీ తలంపును మార్చును.

**వీటన్నిటికి పైగా, మీ పాపమును క్షమించి, పాప అలవాటునుంచి విడుదలనిచ్చి, మిమ్మల్ని ఆయన యొక్క బిడ్డగా అంగీకరించుటకు సిద్ధముగా ఉన్నారు యేసు. మీకు నూతన కృపను అనుగ్రహించి నూతన ప్రారంభమునిచ్చుటకు తగినవ్యక్తిగా ఉన్నారు. అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును (సామెతలు. 28:13) అని లేఖనము చెప్పుచున్నది. మీ యొక్క అతిక్రమములను ఒప్పుకొని వదిలివేసి, విడుదలను పొందుకొని, ఒక క్రొత్త జీవితమును ప్రారంభించండి!**



# మండుచుండు!!

**నేడు దేవునికొరకు మండి ప్రకాశించ వలసిన ఏలీయాలు వేడిలేక చల్లదనములేక గోరువెచ్చగా జీవితమును జీవించుచున్నారు. మనము ఏదో మనసుకు నచ్చిన జీవితము జీవించవలెను అనే దానికొరకు యేసు రక్తమును చిందించలేదు. మనము ఆయనలో జీవించవలెను అనేదానికొరకే ఆయన యొక్క వెలకట్టలేని రక్తము చిందించబడింది. మనము లోకమునకు జీవించుచు, క్రీస్తు కొరకు జీవించుచుండుట కొరకు కాదు, యేసు కొరకు మాత్రము జీవించుటకే, దేవుని అద్వితీయ కుమారుని యొక్క రక్తము చిందించబడింది.**

యెహోషువ ఇశ్రాయేలు ప్రజలను చూచి "ప్రభువును సేవించుట మీ దృష్టికి నీచమైనదైతే, మరల ఎవరిని సేవించెదరు" అని నేడు తెలుసుకొనంది. నదికి అవతలివైపు మీ తండ్రులు సేవించిన దేవుళ్ళను సేవించెదరా? మీరు నివసించే దేశము యొక్క పౌరులైన అమోరీయుల దేవుళ్లను సేవించెదరా? నేను నా ఇంటివారందరును ప్రభువునే సేవించెదము అనెను. ఇశ్రాయేలు ప్రజలు ప్రభువు యొక్క స్వకీయ జనమే. అయినను వారు మార్గము తప్పి ఇతర దేవతలను సేవించారు. ఇప్పుడు దేవుని కొరకు యెహోషువ సంకల్పముతో లేచి, ఈ వాక్యములను ఆ ప్రజలకు చెప్పారు. యేసయ్య కావాలి లోకము కావాలి అని రెండురకాలైన జీవితము జీవించుటకు సాధ్యపడదు. ప్రభువు కొరకు ధృడనిశ్చయముతో ఉండవలెను.



నేడు దేవుని పిల్లలైన మనము యెహోషువవలె ధృఢ సంకల్పముతో ప్రభువును పట్టుకొనవలెను అని ఇండియా దేశము యేసయ్యను ఎరిగియుండును. కాని పెదమొత్తము ప్రపంచమును వదలలేకుండా, యేసయ్యను వదలలేకుండా చీకటియైన ప్రపంచములో ప్రకాశించుటకు సాధ్యపడకుండా. ఇశ్రాయేలులో ఎప్పుడైతే మంచి నాయకులున్నారో అప్పుడంతా ప్రజలు ప్రభువు పూర్ణ మనస్సుతో వెంబడించారు. వారిని నడిపించుటకు సరైన రాజులు లేనప్పుడు ప్రజలు



ప్రభువు యొక్క దృష్టికి కీడైనదానిని చేయుచు వచ్చారు. దేవుడు వారికి ఎంత మేలులు అద్భుతములు చేసినను, వాటిని మరచి ప్రభువును వదిలి తొలగి వెళ్ళారు.

వేడి లేక చల్లదనము లేకు వారు జీవించినందువలన వాగ్దానము చేయబడిన కనానులోనికి ప్రవేశించుటకు సాధ్యపడలేదు. వేడి యుండిన యెహోషువ కనానులోనికి ప్రవేశించెను.

మీరు ఈ భూమి మీద పరిశుద్ధముగా జీవించు యేసయ్యను గురించి మాత్రమే పరలోక రాజ్యమునకు ప్రవేశించగలరు అనేదానిని మీకు జ్ఞప్తికి తెచ్చుచున్నారు.

ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు (మత్తయి 6:24). ఒకరిని ద్వేషించి ఇంకొకరిని ప్రేమించును; లేదా ఒకరిని పట్టుకొని ఇంకొకరిని నిర్లక్ష్యము చెయ్యును. దేవునికి లోకములోని వస్తువులకు పరిచర్య చేయుటకు మీ ద్వారా సాధ్యపడదు. ప్రపంచము అందులోని కోరికలకు ఒకరోజు నశించిపోవును. దానిని వెంబడించినవారు అలాగే నశించిపోయెదరు. ప్రభువు కొరకు మండుచుండవలసిన సమ్సోను, ప్రపంచ కోరికలను శారీరక కోరికలకు స్థానమిచ్చి, వేడి లేక చల్లదనము లేక దేవుని యొక్క దర్శనమును వదిలి తొలగి పోయెను. నేడు అనేకులు యవ్వనస్థులు ప్రపంచ కోరికలను సుఖాలకు స్థానమిచ్చి ప్రభువు కొరకు ప్రకాశించుటకు సాధ్యపడకుండా సమ్సోను వలె దర్శనమును కోల్పోవుచున్నారు.

ఈ



అంత్యకాలములో దేవుని కొరకు పెద్ద విషయములను సాధించవలసిన మీరు, ఇలా రెండువైపుల ఉండినట్లయితే ఎవ్వరికి ఎటువంటి ఉపయోగములేకుండా ఉండినట్లయితే కక్కివేయుదును అని ప్రభువు చెప్పుచున్నారు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా!**
**ఈ ప్రపంచం అందులో ఉండే సమస్తము ఒక రోజు నశించిపోవును. నశించిపోవుచున్న లోకమును ఆనుకొని జీవించకుండా, నశించిపోని దేవుని ఆనుకొని ప్రభువు కొరకు వేడి ఉండండి. వేడి లేకుండా చల్లధనము లేకుండా ఉండుట సానుభూతికరమైన జీవితము. మీరు ఎటువంటి పరిస్థితిలోను పాపమునకు స్థానమివ్వకండి.**

**యెహోషువ వలె ప్రభువునందు ధృఢసంకల్పముతో ధృఢముగా ఉండండి.**

**అప్పుడు మీరు ప్రభువు కొరకు మండి ప్రకాశించండి!**



# నేను ఒక ప్రార్థన వీరుడిని

## ధృఢమైన ప్రార్థన (దానియేలు)

ప్రార్థనలో పట్టువదలకుండా, విశ్వాసముతోను, నమ్మకముతోను ప్రార్థించుటే ధృఢమైన ప్రార్థన. వైవిధ్యమైన పరిస్థితిలో ప్రార్థించిన పలువురిని పరిశుద్ధ గ్రంథములో మనము చూచుచున్నాము. ప్రతియొక్కరియొక్క ప్రార్థన ప్రత్యేకమైనదిగానే ఉన్నది. గడచిన నెలలో పేతురు కొరకు సంఘసభ్యులు భారముగా ప్రార్థించినప్పుడు, అతడు చెరశాల బంధకమును దేవుడు మార్చాడు అనేదానిని గురించి చదివాము. ఈ నెల “దానియేలు ఎలా తన యొక్క ధృఢమైన ప్రార్థన ద్వారా కార్యమును జయముగా మార్చారు” అనే దానిని గురించి చూడబోవుచున్నాము.

### దానియేలు ధృఢమైన ప్రార్థనలు

- దానియేలు, రాజు యొక్క ఆజ్ఞను మీరి, ప్రతిరోజు ముమ్మారు మోకరిల్లి ప్రార్థించెను (దానియేలు 6:10). ఇది ఆయన యొక్క ధృఢసంకల్పమును, అంకితభావమును సూచించుచున్నది.
- ఆయన ప్రార్థించేటప్పుడు, యెరూషలేము వైపు పై గదిలో, కిటికీ తలుపులు తెరచి ప్రార్థించెను (దానియేలు 6:10). ఇది ఆయన యొక్క ప్రార్థన జీవితములో బహిరంగమైన విషయమును సూచించుచున్నది.



- ఆయన సింహపు గుహలో వేయబడినప్పుడు కూడా, ప్రార్థనను వదలలేదు. ఆయన మిక్కిలి విశ్వాసముతో ప్రార్థించెను (దానియేలు 6:23). ఇది ఆయన దేవుడిని పూర్తిగా నమ్మియుండుటకు సూచించుచున్నది.

దానియేలు ప్రార్థనలో ఒక ధృఢమైన మనిషి అనేదానిని మనము దీని ద్వారా తెలుసుకొనుచున్నాము. ఆయన ఎటువంటి పరిస్థితిలోను తన యొక్క ప్రార్థనను వదలలేదు.

### దానియేలు యొక్క ధృఢమైన విషయములు

యెరూషలెములో స్వతంత్రముగా దేవునిని ఆరాధించి, ఒక యూదునిగా జీవించిన దానియేలుకు స్నేహితులకు, దేవుని తరువాత విషయములను పెద్ద శోధనలను ఎదుర్కొనవలసిన పరిస్థితిలు కలిగినది.

- అన్య దేవతల పేర్లతో సంబంధించబడి తమ పేర్లను మార్చినప్పుడు కూడ, దానిని కూడ వారు ఒక విషయముగా తలంచలేదు. ఏలయనగా వారి హృదయము దేవునికి నేరుగా ఉండినది.
- రాజుగారి విందు ఎవ్వరికి లభించదు; ప్రభువు మనకు అనుగ్రహించియున్నారు అని భుజించియుండవచ్చును.

కాని, మైల పడినదానిని తప్పించవలెనని ప్రభువు యొక్క ఆజ్ఞలు దానియేలు హృదయములో ఉండెను. భోజనపు అలవాటు వారియొక్క ఆత్మను చెరిపివేయును కాబట్టి ఆహారము సమయములో దానియేలు అతని స్నేహితులు ధృఢముగా ఉన్నారు. ఆహారము నన్ను మైల పరచకుండునట్లు తన హృదయములో చేసుకొనిన నిర్ణయమును దృఢముగా అనుసరించారు (దానియేలు 1:8-17).

▸ దర్యావేషు రాజు తనను తప్ప వేరే ఏ దేవునిని మ్రొక్కినను సింహపు గుహలో వేయబడెదరు అనే ఆజ్ఞ జారి అయినను, దానియేలు జీవముగల దేవునినే మ్రొక్కి విన్నపము చేయుటలో ధృఢముగా ఉన్నారు. రాజుగారు ప్రధానులు దానియేలు వద్ద తప్పును వెదకుటకు మార్గములు వెదకికూడా, తన ఇంటిలోపలికి వెళ్ళి, తన పైన గదిలో యెరూషలేముకు నేరుగా కిటికీ తలుపులు తెరచియుండగా, అక్కడే ముమ్మారు ప్రతిరోజు ముమ్మారు తన దేవునికి ముందుగా మోకరిల్లి ప్రార్థించి, స్తోత్రము చెల్లించారు (దానియేలు: 6:10).

## దానియేలు ప్రార్థన

▸ దానియేలు ప్రార్థన సింహములను సృజించిన దేవుని మీద ఉండెను. అతను సింహపు గుహకు భయపడలేదు. సింహపు గుహలో వేయబడిన దానియేలు వద్ద, “నీవు ఎడతెగక ఆరాధించే దేవుడు నిన్ను కాపాడుటకు శక్తిమంతుడు” అని దర్యావేషు రాజే చెప్పే స్థాయికి, ఆయన యొక్క దృఢమైన విశ్వాస జీవితము, దానియేలు దేవుని మీద విశ్వాసము కలిగియున్నందువలన అతనికి ఒక నష్టము కలుగలేదు అని లేఖనము చెప్పుచున్నది (దానియేలు. 6:23).

▸ సింహపు గుహ యొక్క అనుభవము దానియేలుకు జయమును అనుగ్రహించినది. సింహపు గుహకు పంపకుండానే దానియేలును తప్పించుటకు శక్తివంతుడు మన దేవుడు. కాని దర్యావేషు రాజు బబులోను ప్రజలు దేవుని యొక్క శక్తి మహత్యమును ఎరుగనేరరు. దర్యావేశు రాజుగారు “జీవముగల దేవుడు, ఆయన ఎన్నటెన్నటికి నిలిచియుండును; దానియేలును సింహపు నోటికి తప్పించిన అదే దేవుడు తప్పించేవాడును రక్షించేవాడును. ఆకాశములను భూమిలోను సూచనలను అద్భుతములను చేసేవానిగా ఉన్నారు” అని దేవునిని మహిమపరచారు (దనియేలు. 6:26,27).

▸ దానియేలు యొక్క దృఢమైన ప్రార్థన జీవితము, ధృఢమైన విశ్వాసము, పరిశుద్ధాత్మ యొక్క



నడిపింపుదల ఆయనను పరిశుద్ధముగా దర్శనముకలిగిన జీవితమునకు నడిపించబడి. అదే దానియేలు యొక్క కార్యములను జయముగా మార్చినది.

▸ దర్శనమును దాని అర్థము చెప్పనట్లయితే దేశములోగల జ్ఞానములందరిని హత్య చేయుటకు నెబుకద్నెజరు ఆజ్ఞాపించారు. అందులోను దేవుడు జయమును అనుగ్రహించారు.

బానిసగా బబులోనుకు వచ్చిన యవ్వనస్థుడు దానియేలును దేవుడు ఆ దేశమునకే అధికారిగా హెచ్చించారు. దానియేలు సమస్త పరిస్థితులలోను దేవునియందు స్థిరముగా నిలబడినందున దేవుని నామము మహిమపరచబడినదే ఇందుకు కారణం.

ప్రియమైన యవ్వన సహోదరుడా, సహోదరి! దేవుడు మనతో ఉండినట్లయితే ఎటువంటి పరిస్థితిలోను మనల్ని ఏమి చేయుటకు సాధ్యపడదు. దానియేలు వలె భయపడకుండా దృఢముగా ప్రార్థనద్వారాను, విశ్వాసముద్వారాను పరిశుద్ధ ఆత్మ సహకారముతో ఎటువంటి పరిస్థితిలోను ఎదుర్కొనుటకు నేర్చుకొనునప్పుడు, మన యొక్క విషయములు విజయముగా మారును అనేదాంట్లో సందేహములేదు.

# సంచలన వార్తలు!

Hi Friends, అందరు ఎలా ఉన్నారు? సంచలన వార్తలు అనే ఈ శీర్షిక ద్వారా మరలా మిమ్మల్ని కలుసుకొనుటలో నాకు మిక్కిలి సంతోషము !

యెహోషువ అమోరీయులను ఎదిరించి పోరాడినప్పుడు ప్రార్థన చేసి, ఇశ్రాయేలీయులందరు చూచుండగా గిబియోను మీదను అయ్యాలోను మీదను సూర్యుడిని చంద్రడిని నిలిపియుంచుటయు, ఏలియా ఆకాశమునుంచి అగ్ని రపింపజేసి, అక్కడున్న ప్రజలకు ప్రభువే దేవుడు అని నిరూపించుటను, యేసయ్యా పెద్ద గాలి వానను సముద్రపు అలలను గాలిని నీటిని ఆజ్ఞనిచ్చి దానిని నిమ్మళపరచుటను మనము లేఖనములో చూచుచున్నాము. ఈ అద్భుతములు విజ్ఞానాన్ని అతీతమైన ప్రకృతి విధిని మార్చివేసింది,





ప్రకృతిని నియంత్రించి పలు ప్రజలను దేవుని వద్ద త్రిప్పినది.

ఎందుకు యేసయ్యా శిష్యుడైన Doubting Thomas అని పలువురి ద్వారా పిలవబడ్డారు తోమాకు, తన యొక్క విశ్వాస సమృద్ధివలన ఇటువంటి అద్భుతములను చేసియున్నారు, ఆయన ఒక రోజు కేరళ రాష్ట్రము పాల్ అరయిల్ అనే ప్రాంతములో ఒక గుడివద్ద ఒక కోనేటి ఒడ్డున నడిచి వెళ్ళుచుండెను, కొందరు మనుష్యులు మరణించిన తమ పూర్వీకులకు పూజను చేయుచుండెను. అప్పుడు ఆ కోనేటి నీటిని, తమ అరచేతి ద్వారా తీసుకొని పైకి వేసి ఆ నీళ్ళు తమ పూర్వీకులకు చేరునట్లు ప్రార్థించుచుండెను. దీనిని చూసిన తోమా, ఎందుకు మీరు పైకి నీటిని విసిరి మరలా కిందికి వచ్చుచున్నది. అయితే మీ దేవుడు మీ యొక్క విన్నపమును అంగీకరించలేదనే కదా అర్థం. నేను మ్రొక్కే నా దేవుడు నా విన్నపమును అంగీకరించుట మాత్రమే కాదు, అందుకు సూచనగా నీటిని పైన



నిలబెట్టించును అని చెప్పి వారిని చూసి చెప్పెశారు. సవాళ్ళు విసురుట మాత్రమేకాదు, తోమా ఆకాశమువైపు చూసి, యేసయ్యను చూసి ప్రార్థించి, ఆ కోనేటిలో దిగి తన రెండు చేతులతో నీటిని అల్లుకొని, విశ్వాసముతో పైకి విసిరారు. పైకి వెళ్ళిన నీరు క్రింద పడకుండా అందరు ఆశ్చర్యపడేవిధంగా గాలిలో పూలవలె నిలబడింది. అంతేగాక, తోమా తన చేతులతో నీటిని అల్లిన ఆ స్థలము నీళ్లు నిండి సమపడకుండా చిన్న గుంతవలే కనిపించింది. ఆ సంఘటన అడవి మంట వలె అతి వేగముగా ఆ నగరము మొత్తం ప్రాకింది. వెంటనే ఆ పట్టణములో ఉన్న ప్రజలు ఆ అద్భుత దృశ్యాన్ని చూచుటకు ఆ కోనేటికి వచ్చి, దానిని చూసి, తోమా దేవుడే దేవుడు అని ప్రశంసించారు. ఈ అద్భుతము ద్వారా ఆ పట్టణములో గల సుమారు 1050 మంది యేసు క్రీస్తుని అంగీకరించారు. బాప్తిస్మము పొందుకొన్నారు. ఈ అద్భుతము జరిగిన స్థలము ఇంకా కేరళాలో గల పాళయ్ ఊరులో ఉన్నది.


ఇటువంటి, ప్రకృతికి అజ్ఞనిచ్చే అద్భుతములు ఈ కాలములో జరుగున అని చెప్పి ఆశ్చర్యపడేవిధంగా, కన్యాకుమారిలో నుంచి ఒక సంచలన వార్త వచ్చినది.

కొద్ది రోజులకు సంవత్సరముల క్రితం కన్యాకుమారి జిల్లాలో ఒక ప్రార్థన కూడిక జరుగుచుండినది. ఆ ప్రార్థన కూడికలో ప్రసిద్ధిగాంచిన దేవుని సేవకులు కలుసుకొని దేవుని సందేశమునందించారు. ఈ ప్రార్థన కూడికకొరకైన సిద్ధపాటు పనులు కొద్ది రోజులకు ముందుగానే ప్రారంభించబడినది. కాని ఆ prayer meetingకు 2 రోజులు ముందుగా తమిళనాడు మొత్తము కొద్ది జిల్లాలో భారీ వర్షము కురిసినది; కన్యాకుమారి జిల్లాలో రాత్రి పగలు నిరాటంకంగా భారీ వర్షము కురియగా, దాని కారణముగా ఆ జిల్లా మొత్తము Red alert వేయబడినది. మనందరికి తెలిసినట్లుగానే రెడ్ అలెర్ట్ అనేది ఆపదకు సూచన. అందరు వచ్చేందుకొరకైన అవకాశములు ఉన్నవి. ఇటువంటి ఒక పరిస్థితి మధ్యలోనే ఆ ప్రార్థన కూడిక నిర్వహించబడినది, ఈ కూడికలో లక్షలకొలది ప్రజలు కలుసుకొన్నారు. తమిళనాడు మొత్తము గల దేవుని ప్రజలు ఈ కూడికకొరకు ప్రార్థించుటకొరకు. ఆ దేవుని మనుష్యుడు. ఈ కూడికకొరకు ప్రార్థించేటప్పుడు, "నీవు ఆ జిల్లాకు వెళ్ళు, నేను అక్కడికి వచ్చి బలమైన అద్భుతములను చేసెదను" అని చెప్పి పంపగా, రెడ్ అలెర్ట్ జారి చేయబడియున్న ఆపదకరమైన ఆ పరిస్థితిలోను ఆ కూడిక మూడు రోజులు ఎటువంటి ఆటంకము లేకుండా నిర్వహించబడినది. యావత్తు ప్రపంచమే ఏమి జరుగును అని ఎదురుచూస్తున్న సమయములో, కన్యాకుమారి జిల్లాలో వేయబడియున్న రెడ్ అలెర్ట్ మార్చబడినది. ఇక అక్కడ ఎటువంటి ఆపద లేదు అని నివేదిక జారిఅయినది. అంతేగాక, ఆ ప్రార్థన కూడికలో దేవుడు ప్రకృతికి అతీతమైన కొన్ని అద్భుతములను చేసి పలువురికి జీవితమును త్రిప్పివేశారు. ప్రార్థించే మనుష్యుల యొక్క విశ్వాసము నిండిన వాక్యములు ప్రకృతిని కూడా ఆదీనములోనికి తీసుకొని వచ్చును అనేదానికి ఎంత పెద్ద సాక్ష్యముగా ఉన్నది ఈ సంఘటన.

**అబ్బా... ఈ అద్భుతములు మన యొక్క ఊహకు అందని స్థాయికి ఆశ్చర్యముగా ఉన్నది. ప్రకృతికి ఆజ్ఞాపించే ఇటువంటి అద్భుతములను కేవలం వినేవారిగా మాత్రము కాదు, దానిని చేసేవారిగాను ఉండుటకే దేవుడు మనల్ని ఎన్నుకొనియున్నారు. అందుకొరకే మహా పరిశుద్ధమైన విశ్వాసమును మనకు అనుగ్రహించియున్నారు. ఆ విశ్వాసములో మనము ఎదుగుచున్నామా? మనయొక్క విశ్వాసపు కొలకర్ర ఎలా ఉన్నది? సాధారణ విశ్వాసము కాదు, ధృఢమైన ఖచ్చితమైన విశ్వాసము, క్రయధనమునిచ్చిన ఒక ప్రార్థన జీవితము, 'దేవుని ద్వారా నేను ఉపయోగించబడవలెను' అనే తీరని దాహము మాత్రమే ఇటువంటి అద్భుతములకు మార్గమును తెరచును. ప్రార్థించుదాం, కార్యాచరణకావించుదాం, ప్రభువుకొరకు అసాధ్యమైన కార్యములను చేసెదము.**

(వార్తలు కొనసాగును)



# ప్రార్థించే హస్తముతో

## అక్టోబరు 2025

**1** ప్రపంచస్థాయి ఆర్థిక ఇబ్బందుల వలన, గడచిన సంవత్సరము 78.3 కోట్లమంది ఆకలిచేత బాధపడినట్లు ఐ. స నివేదిక తెలియజేయుచున్నది. ఈ పరిస్థితి మారుటకు మనము ప్రార్థించుదాం.

**2** ప్రపంచ స్థాయిలో సంపూర్ణమైన ఆహారము లేకుండ ఆకలి చేత బాధపడే ప్రజల కొరకు ప్రార్థించుదాం.

**3** ఒక పూట భోజనము, ఉండుటకు స్థలము లేకుండా ఆకలితో ఉండే 78.3 ప్రజలకు ఆహారము లభించునట్లు ప్రార్థించుదాం.

**4** పౌష్టికాహారము నిండిన ఆహారము లేకుండా, ఎదుగుదల ప్రభావితమైన 14.8 కోట్లమంది పిల్లలకు పౌష్టికాహారము గల ఆహారము లభించుటకు ప్రార్థించుదాం.

**5** ఉత్తర ఆసియా, కరీబియన్ మరియు ఆఫ్రికాలో గల పలు దేశములలో ద్రవ్యోల్బణము వెనుకబడి యుండుటవలన, ప్రాణము జీవించుటకొరకైన తక్కువ మోతాదు ఆహారమును కూడా పొందుకొనలేని పరిస్థితిలో గల ప్రజలకొరకు ప్రార్థించుదాం.

**6** రష్యాకు, ఉక్రైనుకు మధ్యలో జరిగే యుద్ధమువలన ఆహారము, ధాన్య వినియోగము కఠిణముగా ప్రభావితమయి ఆహారపు లేమి కలిగియున్నది. ఈ యుద్ధము ఆపివేయబడుటకు ప్రార్థించుదాం.

**7** ఋతువుల మార్పుల కారణమువలన, ప్రకృతి వైపరీత్యము, కరువు కారణముగా ప్రభావితమైన దేశములలో, ప్రభువు మంచి సమృద్ధిని అనుగ్రహించుటకు ప్రార్థించుదాం.

**8** ప్రతి సంవత్సరం ఉత్పత్తి చెయ్యబడే ఆహారములో ఒక భాగము – అనగా 130 కోట్ల టన్నుల ఆహారము వ్యర్థమైపోవుట ఆటంకపరచబడుటకు ప్రార్థించండి.

**9** అభివృద్ధి చెందే దేశములలో ఆహార పదార్థములను భద్రపరచి యుంచుటకు సరైన గాదె లేనందువలన, కోట్ల టన్నుల విలువైన ఆహరములు వ్యర్థపరచబడుచున్నది. ఈ పరిస్థితి మార్చబడుటకును ఆహారపు గిడ్డంగులు అమర్చి ఆహారపు అలవాట్లు సరిగ్గా భద్రపరచుటకు ప్రార్థించుదాం.

**10** నిర్లక్ష్యముచేత ఆహారమును వ్యర్థపరచేవారు మారుమనస్సు పొంది, దానిని ఇతరులకు ఉపయోగకరముగా ఇచ్చే మనస్సు వారికి కలుగుటకు ప్రార్థించుదాం.

**11** కళాశాలలో చదివే విద్యార్థినులు ఒక రోజుకి 10 గంటల సమయము వరకు ఉపయోగించే స్మార్ట్ ఫోన్ బానిసత్వమునుంచి బయటికి వచ్చుటకును, చదువులో శ్రద్ధ వహించి చదువుటకును ప్రార్థించుదాం.

**12** ఒక రోజుకి 3 గంటల సమయమునకు ఎక్కువగా స్మార్ట్ ఫోన్ వినియోగించుటవలన, వెన్నెముక నొప్పి వంటి సమస్యలను ఎదుర్కొనే యవ్వనస్థులు విడుదలను పొందుకొనుటకు ప్రార్థించుదాం.

**13** వీడియో గేములకు బానిసై మానసిక ప్రభావితమైయున్న యవ్వన హృదయులయొక్క భవిష్యత్తును ప్రభువు యొక్క హస్తములో అప్పగించి ప్రార్థించుదాం.



**14** స్మార్ట్ ఫోన్ వినియోగించుటవలన, చిన్నవయస్సులోనే దృష్టిలోపములతో ఉండే ప్రతి యొక్కరికి దేవుడు మంచి దృష్టిని అనుగ్రహించుటకు ప్రార్థించుదాం.

**15** సెల్ ఫోన్ వినియోగించే 14 మొదలుకొని 18 వయస్సు వరకుగల యవ్వనస్థులు సుమారు 38% థొరాసిక్ వెన్నెముక నొప్పిచేత ప్రభావితమయి యున్న వీరు మారుమనస్సు పొందుటకును, దీనినుంచి విడిపించబడుటకును ప్రార్థించుదాం.

**16** సెల్ ఫోనుల ద్వారా ఏర్పడే కీడులను గురించి పాఠశాల మరియు కళాశాలలో అవగాహన సదస్సులను ఏర్పరచుటకు ప్రభుత్వము చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**17** ఇండియాలో సరాసరిగా ప్రతిరోజు 80 హత్య నేరములు నమోదు కాబడుచున్నవి. హత్యకు ప్రేరేపించే ఆత్మలు బంధించబడుటకు ప్రార్థించుదాం.

**18** ఒక సంవత్సరములో మాత్రము 29 వేలకన్నా 193 మంది హత్యా చేయబడుచున్నట్లు, ఉత్తర ప్రదేశములో ఎక్కువ కేసులు నమోదు చేయబడుచున్నట్లుగాను నివేదిక తెలియజేయుచున్నది. ఈ హత్యా సంఘటనలు ఆటంకపరచబటుటకు ప్రార్థించుదాం.

**19** హింసాత్మక మరియు హత్యా సంఘటనలు తగ్గించబడుటకును, రక్షణ సువార్త తీవ్రముగా ప్రకటించబడి హత్యాచర్యలు నివారించబడుటకును ప్రార్థించుదాం.

**20** 30-45 వయస్సుకు సంబందించిన వారిలో 38.5% మంది, 18-30 వయస్సుకు సంబంధించిన వారిలో 35.9% మంది, 45 వయస్సుకు మించినవారిలో 25.6% మంది చంపబడుటవలన, మన దేశములో యవ్వనస్థుల మధ్యలో ఆత్మహత్యలు, హత్యా సంఘటనల దుర్ఘటనలు ఎక్కువగుచున్నది. వీటిని ఆటంకపరచబడుటకు ప్రార్థించుదాం.

**21** మన దేశములోని యవ్వనస్థులు ఒకరిని ఒకరు హత్య చేసుకొని తమ్మును, తమ జీవితములను నశింపజేసుకొనే విషాదస్థితి మారుటకు బ్రతిమలాడి ప్రార్థించుదాం.

**22** మన దేశపు ప్రజలలో హత్యాప్రేరణను కలిగించి మనుష్యుల రక్తములను భూమి మీద చిందింపజేసే మోసపూరితమైన హత్యాప్రేరణాత్మలు నశించబడుటకు ప్రార్థించుదాం.

**23** దేశములలో ఉండే కరువు మారి, వర్షము కురియుటకు, పంట పొలాలు ఆశీర్వదించబడుటకు, మంచి పంటకోతలను చూచుటకు, వాతావరణ పరిస్థితి మార్చబడుటకు తగిన విధంగా, ప్రతియొక్క వ్యవసాయులు జ్ఞానముతోను పనిచేయుటకు ప్రార్థించుదాం.

**24** వేడిచేతను కరువు చేతను, ప్రజలకు రాబోయే బలహీనతలు, శారీరక అలసట, నిర్లిప్తత, మానసికవ్యాధులు, నిద్రలేమివంటి విషయములు మారుటకు ప్రార్థించుదాం.

**25** దేశములలో జరిగే యుద్ధములు, తీవ్రవాద చర్యలు, కలహములు మారుటకును, దేశములలో సమాధానము కలుగునట్లును ప్రార్థించుదాం.

**28** ఇండియాలో సరాసరిగా ఒక గంట సమయమునకు ఒక మహిళా వరకట్న వేదింపులవలన మరణిస్తున్నట్లు నివేదికలు తెలియజేయుచున్నది. వరకట్న వేదింపులు మన దేశమును వదిలి పూర్తిగా తొలగి పోవుటకు ప్రార్థించుదాం.

**29** 2012వ సంవత్సరములో, వరకట్న వేదింపు సంబంధముగా 8,233 సంఘటనలు NCRD నమోదు చేయబడియున్నది. వరకట్న వేదింపును ప్రేరేపించే ఆత్మలు బంధించబడుటకు ప్రార్థించుదాం.

**30** ఇండియాలో ప్రతియొక్క 90 నిమిషములకు ఒక మహిళా వరకట్న వేదింపుల కారణముగా కాల్చబడుచున్నారు. ఒక రోజుకి సుమారు 20 వరకట్న మరణములు జరుగుట ఆటంకపరచబడుటకు ప్రార్థించుదాం.

**31** ఇండియాలో ప్రతిసంవత్సరము 6,000కన్నా ఎక్కువమంది కేసులు నమోదు చెయ్యబడుచున్నది. ఈ కేసులు త్వరలో ముగించబడుటకు ప్రార్థించుదాం.





# ఉజ్జీవపు విత్తనములు!




గడచిన నెల, 33 నెలలుగా నిరంతరంగా శ్రమించి, మెంజునాపురం మరియు దాని చుట్టు గల 125 గ్రామములలో సువార్తలను ప్రకటించి, 54 విద్యాసంస్థలను పలు ఆలయములను నిర్మించి, విస్తారమైన ప్రజలను రక్షణలో నడిపించి గోదుమ గింజగా పడిన జాన్ థామస్ గారి గురించి చూశాము. ఈ నెల ప్రభువును నిజాయితీగా వెంబడించిన కాలేబ్, కొండ ప్రదేశమును నాకివ్వండి అని ప్రార్థించినట్లుగా, "ప్రపంచములోనే ఎక్కువ కష్టమైన మనుష్య దలమును నాకివ్వండి, అక్కడ మీ కొరకు పరిచర్య చేసెదను" అని ప్రార్థించిన ఒక అద్భుతమైన మిషనరీ యొక్క జీవితమును గురించి చూద్దాం.

యవ్వన ప్రాయం: 1782-వ సంవత్సరం, ఇంగ్లండు దేశములో తన యొక్క తల్లిదండ్రులకు ఎనిమిదవ బిడ్డగా జన్మించారు రాబర్ట్ మోరిసన్. ఆయన చిన్న వయస్సులోనే చెక్క అచ్చులను ఉత్పత్తి చేసే కంపెనీలో తన యొక్క తండ్రికి సహాయము చేయుటకు వచ్చారు. దైవభక్తి కలిగిన తన తండ్రి ద్వారా తన యొక్క విశ్రాంతి సమయమును లేఖనమును తెలుసుకొనుటలో వెచ్చించెను. ఆట్లాడుటకు కొంచెం సమయము కేటాయించి, ఇతర సమయములలో తన యొక్క సంఘ బోధకుని వద్ద క్రీస్తుని గురించి, లేఖన పాఠములను గురించి పరిశోధించి తెలుసుకొనుటలో గడిపెను, 14 వయస్సులో రాబర్ట్ పాఠశాలను వదిలి వెళ్లి తన యొక్క తండ్రిగారి వృత్తిలో శిక్షణ పొందారు.

ఆహ్వానము: తన యొక్క 15-వ వయస్సులో, మారుమనస్సు పొంది ప్రతిరోజు క్రీస్తునందు ఎదుగుటకు ప్రారంభించారు. కొన్ని మిషనరీ సంస్థల యొక్క నెలవారి పత్రికలను తీసుకొని చదువుటతోపాటు, యేసయ్యను గురించి ఎరుగని విదేశీయులకు తాను కూడ ఒక మిషనరీగా వెళ్ళి సువార్తను ప్రకటించవలెను అనే భారం కలిగినది. తల్లిగారేమో తాను ప్రాణాలతో ఉన్నంతవరకు వెళ్ళకూడదు అని దృఢముగా ఉన్నారు. కాని ఇతను దేవుని సేవకొరకు ప్రార్థిస్తూనే ఉన్నారు. తన యొక్క 20-వ వయస్సులో తల్లిగారు మరణించారు. తల్లిగారి మరణానంతరం, ఇంగ్లాండుకు వెళ్ళి, 2 సంవత్సరములు మిషనరీ శిక్షణ తీసుకొని, మిషనరీగా వెళ్ళుటకు సిద్ధపడుటలో మిక్కిలి సంతోషించిన మోరిసన్, తన కుటుంబికులకు తెలియజేశారు. ఇంగ్లాండు దేశములోనే పరిచర్య కొరకైన ఎక్కువ అవకాశములు ఉండేటప్పుడే విదేశాలకు వెళ్ళి నీ యవ్వన ప్రాయమును ఎందుకు వృద్ధా చెయ్యాలి మాటలద్వారా సొమ్మసిల్ల జేశారు. అప్పుడు రాబర్ట్ చైనా దేశమును గురించిన భారమును పొందుకొని అందుకొరకై ప్రార్థించుచుండెను.

1807-వ సంవత్సరం చైనా దేశమునకు పంపుటకు చైనా దేశమునకు వలసవెళ్ళుటకు అనుమతి నిరాకరించింది. కాబట్టి అమెరికా దేశములో గల రాష్ట్ర కార్యదర్శివద్ద పరిచయ లేఖ ఒకటి పొందుకొని, అమెరికా ఓడలో చైనా దేశమునకు బయలుదేరారు. ఏడు నెలల ప్రయాణము తరువాత 1807-వ తరువాత సెప్టెంబరు నెల, చైనాలో గల కెండెన్ అనే ప్రాంతాన్నికి చేరారు. కెంటెనులో ఉండే అమెరికా కౌన్సిల్ కంపెనీవారు ఇతనిని పర్యవేక్షించుటకు ప్రారంభించారు. కాబట్టి మోరిసనుక్కు చైనా భాషను నేర్చుకొనుట కూడ ఎక్కువ రహస్యంగా చేయబడవలసివచ్చింది. సువార్తను బహిరంగముగా ప్రసంగించకూడదు అనే ఆటంకము కెంటెనులో ఉండినను. మోరిసన్ తన యొక్క సమయమును



వృద్ధాచెయ్యకుండా, ఇద్దరు రోమన్ క్యాథలిక్ స్నేహితులను కనుగొని వారి వద్ద చైనా భాషను నేర్చుకొనుటకు వెళ్ళినప్పుడు, “మీకు మేము భాషను నేర్పించడము వలన మా ప్రాణాన్నికి ఆపద కలదు, అధికారులు మమ్మల్ని ఖైదీ చేసి హింసించేదానికన్నా ముందుగా, మేమే మమ్మల్ని చంపుకొనుటకు ఎల్లప్పుడు విషం ఉంచుకొనియుంటాం” అన్నారు. భాషను బాగా నేర్చుకొని మొదటగా చైనా నిఘంటువును రూపొందించి రహస్యంగా లేఖనమును తర్జుమా చేశారు. కెంటెన్ వచ్చి 18 నెలలోనే చైన భాషలో నిఘంటువును (Dictionary) సిద్ధపరచి ఇచ్చిన మోరిసన్ తూర్పు ఇండియా కంపెనీవారు అభినందించి ఆయనకు తర్జుమాదారుడు అనే పదవిని ఇచ్చి నెలవారి జీతమును ఇచ్చుటకు అంగీకరించారు.



కుటుంబ జీవితము: చైనా దేశములో జీవించిన ఇంగ్లండు వైద్యుని కుమారునిగా మేరి మార్టేన్ ని వివాహము చేసుకొన్నారు. చైనా వాతావరణ పరిస్థితిలో మేరీ ఎక్కువ అస్వస్థతకు గురయ్యి, 1815-వ సంవత్సరం తన యొక్క ఇద్దరు చిన్న పిల్లలతో ఇంగ్లండుకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడినది. మోరిసన్, తన యొక్క సంపూర్ణ సమయమును పరిచర్యలో వెచ్చించెను. ఆరు సంవత్సరముల దూరం తరువాత మేరీ కూడ పిల్లలు చైనా వచ్చినను కొద్ది రోజులలోనే మేరీ అస్వస్థతకు గురయ్యి మరణించారు. 9 వయసు కుమార్తె అయిన రెబెకా, ఏడు సంవత్సరముల జాన్ మరలా ఇంగ్లండు దేశమునకు చదువు కొరకు పంపివేయబడ్డారు. కుటుంబ జీవితములో పలు కష్టములు, మానసిక వేదనలను అనుభవించిన మోరిసన్, పిల్లలు వెళ్ళిన తరువాత, ఏకాంతములో లేఖనమును తర్జుమా చేయుటలో పూర్తి శ్రద్ధవహించారు.

పరిచర్య: చైనా భాషలో ఆయన యొక్క ప్రజ్ఞావివేకము ఎక్కువగా అభివృద్ధిచెందింది. సువార్తకు చైనాలో మొదటి మిషనరీ అని ఇతను పరిగణించబడ్డారు బహిరంగముగా సువార్త చెప్పుటకు సాధ్యపడలేదు. తూర్పు ఇండియా కంపెనీ వారు ఇతని యొక్క సువార్త పరిచర్యకు ఆటంకముగా ఉండినను, 1815-వ సంవత్సరం, చైనా భాషలో క్రొత్త నిబంధనను, తర్జుమా చేసి, విడుదల చేసినప్పుడు, కంపెనియర్ మోరిసనును ఉద్యోగమునుంచి తొలగించారు. పలు బెదిరింపులు, వ్యతిరేకతలు ఆటంకముగా ఉండినను, 1824-వ సంవత్సరం లేఖనమును పూర్తిగా చైనా భాషలో తర్జుమా చేసి విడుదల చేశారు.

ఇంగ్లండు దేశమునకు సెలవులలో వెళ్ళి, రెండు సంవత్సరములు అక్కడగల పలు ప్రాంతములలో చైన దేశము యొక్క అవసరతలను పంచుకొన్నప్పుడు, మిషనరీగా వచ్చుటకు పలువురు ముందుకు వచ్చారు చైనా భాషను, నేర్పించారు. చైనా మహిళల మధ్యలో క్రీస్తు ప్రకటించబడవలసిన అవసరతను ఎత్తి చూపి తన యొక్క ఇంట్లోనే పరిచర్య కొరికగల మహిళలకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. అక్కడ తరగతిలో నేర్చుకొన్న అనేకులు, చైనాకు మిషనరీగా వెళ్ళారు. 1826-వ సంవత్సరం మరలా చైనా వచ్చి, కెంటెన్ ప్రాంతములో తన యొక్క పరిచర్యను చేశారు. కొందరు క్రైస్తవ సాహిత్యాలు చైనా భాషలో తర్జుమా చేశారు. కంపెనీ సమయము, పరిచర్య అని ఎక్కువ పని ఒత్తిడివలన, బలమును కోల్పోయి, అస్వస్థతకు గురయ్యి 1834-వ సంవత్సరము రాబర్ట్ మరణించారు. చైనాలో 25 సంవత్సరములు కఠోరముగా శ్రమించి, కొందరిని మాత్రమే క్రీస్తునందు నడిపించుటకు సాధ్యమైనప్పటికి, లేఖనమును చైనా భాషలో తర్జుమా చేసి నశించిపోని సేవచేశారు.

**ప్రియమైన యవ్వనస్థులారా...! క్రీస్తు కొరకు తమ కుటుంబమును, బంధములను, అంతెందుకు సైతం లెక్క చెయ్యని రాబర్ట్ పేరు మిషనరీల ద్వారా తాను, చీకటియైయున్న పలు దేశములకు సువార్త వెలుగును మోసుకొని వెళ్లబడింది. వీరు ప్రభువు కొరకు జీవించుట మాత్రమే ఉద్దేశముకావించుకొని, సువార్త విత్తనములుగా నేలలో విత్తబడినందువలన తాను నేడు మనవంటి అనేకులు క్రీస్తు ప్రేమను అనుభవించుచున్నారు. వీరివంటి కఠోరమైన పనిరంగములోను క్రీస్తు కొరకు ఒక గుంపు ప్రజలను పరలోకమునకు సిద్ధపరచుటకు మనలో ఎంత మంది కలరు?**

# క్రైస్తవ్యం




**Hi, సహో, సహీ!**

క్రైస్తవ్యం నాడు నేడు అనే శీర్షికలో మిమ్మల్ని మరలా కలుసుకొనజేసిన దేవునికి స్తోత్రం. ఈ నెల హృదయములో దేవుని వాక్యము అనే శీర్షికలో పోల్చి చూద్దాం. సెలవు రోజులలో, నా యొక్క అవ్వగారు తాతగారు ఇంటికి వెళ్ళేటప్పుడు నా యొక్క తాతగారు వాక్యములను కంఠస్తం చెయ్యమని చెప్పేవారు. అప్పుడు నాకు కష్టముగా అనిపించింది. నేడు తిరిగి చూసినట్లయితే, ఆ చిన్న సభ్యతకు వెనుక ఎంత పెద్ద మహత్యం దాగియున్నది అని ఇప్పుడు అర్థమగుచున్నది.

నేను చిన్నపిల్లలు మరియు యవ్వనస్థుల మధ్యలో పరిచర్య చేయుచున్నాను. అందులో చిన్నారులు సులభంగా వాక్యములను కంఠస్తం చేయుచున్నారు. కొన్ని సందర్భములలో పోటిలో పాలుపంచుకొని ఎన్ని వాక్యములు అయిన సులభంగా చెప్పేసేవారు. కాని వారు యవ్వనస్థులైనప్పుడు, ఆ వాక్యములు మనసులోనుంచి మగ్గిపోవుచున్నది.

## మత్తయి అనబడే ఆ కాలపు యువకుడు

నాటి యువకులకు మాదిరిగా, మత్తయి అనబడే యవ్వనస్థుడు, లేఖన వాక్యములను బాగా ఎరిగియున్నారు. కాబట్టి అక్కడ యేసు చేసే కార్యములను చూసే కొలది ఆయనకు పాత నిబంధన వాక్యములు జ్ఞప్తికి వచ్చింది. అందువల్లనే 60కన్నా ఎక్కువ వాక్యములను పాత నిబంధననుంచి వాక్యాలను ఎత్తి చూపి తన యొక్క మత్తయి సువార్తలో వ్రాసియున్నారు. అందువలన తాను మత్తయి పుస్తకం క్రొత్త నిబంధనలో మొదటి లేఖనముగాను పాత నిబంధన గ్రంథమును క్రొత్త నిబంధన గ్రంథమును చేర్చే లేఖనముగాను ఉన్నది. ఇది ఒక విధంగా, ఒకరి యొక్క వాక్యము యొక్క బలమే!

## నేటి సవాళ్ళు

నేటి యవ్వనస్థులు వేరే ప్రపంచములో జీవించుచున్నారు. ఎక్కువగా ఏకాగ్రత లేమి (చరవాణి, సామాజిక మాధ్యమాలు, చదువు, ఉద్యోగము), అటువంటి పరిస్థితిలో వాక్యము మనస్సులో నిలిచియుండజేయుట శ్రమము. అయినను సత్యం మారదు,

హృదయములో వ్రాయబడిన లేఖనమును సత్యాత్మ ఎత్తి చూపి, మనల్ని సన్మార్గం చూపును.

## కంఠస్థం చేసే మార్గాలు



కొన్ని ముఖ్యమైన భాగములను ఎన్నుకొని కంఠస్థం చేయుట మంచిది: ఉదాహరణకు రోమా 8, యోహాను 15, మత్తయి 5:3-12. ఇంకా, బెర్కమన్స అయ్యగారి పాటలు వాక్యానుసారముగా వ్రాయబడుటను గుర్తుంచుకొనండి. పాటలు పాడినట్లయితే, మనస్సులో వాక్యము వేగముగాను లోతుగాను ముద్రించబడును.

## దేవుని యొక్క వాగ్దానము

యిర్మియా 31:33-లో దేవుడు చెప్పియున్నారు:

“ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే.”

ఆ వాగ్దానము నాటి యవ్వనస్థులకు చెందినది; నేటి యవ్వనస్థులకు చెందుచున్నది. వాక్యము మనలో వ్రాయబడినట్లయితే, అది ఒక తరమును మాత్రమేకాదు, రాబోవు తరాన్నికూడా మార్చే సత్యముగా ఉండును.

**కాబట్టి లేఖనమును ప్రేమించండి! ప్రతిరోజు దానిని శ్వాసించండి!!**

# ఇది కాదు Trendu



హలో ఫ్రెండ్స్, ఈ trend article ద్వారా మరలా మిమ్మల్ని కలుసుకొనుటలో మిక్కిలి సంతోషించుచున్నాను.

మనము కొన్ని విషయములలో మాదిరిగా ఉండవలెను అని లేఖనము మనకు చెప్పుచున్నది. మనము చేసే కార్యములు మనకు సరియైనదా, సరియైనది కాదా అనేదానిని పరిశీలించి చూడవలెను ఒక భాగముగా ఈ విభాగము ఏర్పరచబడియున్నది అని విశ్వసించుచున్నాము.

నేడు యవ్వనస్థులు మాత్రమే ఎక్కువగా సత్క్రియలు చేయుచుండుట మనము చూచుచున్నాము. సేవాకార్యక్రమాలు వాటి కార్యాలయాల ద్వారా సత్క్రియలను చేసేది Helping tendency. దానినే పౌలు తీతు అనే యవ్వనస్థునికి, "నిన్ను నీవే సత్కార్యములవిషయమై మాదిరిగా కనుపరచుకొనుము" (తీతు 2:7) అని తెలియజేయుచున్నారు. ఇతరులకు సత్క్రియలైన కార్యములను చేయుటకొరకు కృపను తీతుకు ఉండేది.

కొందరు యవ్వనస్థులు పూర్ణ మనస్సుతో సత్క్రియలను చేయుచున్నారు. కొందరికి సత్క్రియ చేయుటకు అనేది కొంచెం కష్టమైన విషయము. ఇంకా కొందరు తమ్మును గురించి ప్రచారము చేసుకొనుట కొరకు తమ్మును అందులో భాగస్వామ్యముకావించుకొనుచున్నారు.

"నేను ఆజ్ఞలన్నిటిని జారిచేయుచున్నాను. నాకు పరలోకము దొరుకునా?" అని యేసు క్రీస్తు ఆ యవ్వనస్థుని కలుసుకొన్నప్పుడు అడుగుటను మనము లేఖనములో మనము చూచుచున్నాము. పరలోకములో సంపదను చేర్చిపెట్టాలంటే నీకు కలిగిన దానిని అమ్మి బీదలకు ఇవ్వు అని యేసు చెప్పారు.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా, నేడు మన చుట్టూ జరిగే కొన్ని విషయములు చూచినట్లయితే వ్యత్యాసముగా ఉంటుంది. తాము గొప్పవారగుటకు బీదవారికి ఇచ్చేదానిలాగా ఫోటో తీసి status వేయుట. సేవాకేంద్రాలు ముందుగా తమ యొక్క గొప్ప విషయములను చేసేది వంటి ప్రకటించుకొనుట అని ఇలా పలు కార్యములు trendగ ఉన్నది. యవ్వనస్థులు తమ్మును మంచివారిలాగా చూపించుకొనుటకు. ఇతరులకు సేవ చేయుటకు ప్రచారముచేసుకుంటున్నారు. నాకు ప్రియమైన దేవుని పిల్లలారా బైబిల్ ఏమి చెప్పుచున్నది?? "సత్క్రియలకు నిన్ను మాదిరిగా ఉంచుకొను". ఇతరులు చేసే సత్క్రియలకు ప్రభువు యొక్క పిల్లలైన మనము చేసే సత్క్రియలకు ఒక బేధము కలదు.

ఐరోపా ఖండమునకు చెందిన మదర్ థెరీసాగారు. మిషనరీగా ఇండియాకు వచ్చినప్పుడు, ఇండియన్ లాగానే జీవించారు. వారు క్రీస్తు ప్రేమ ద్వారా ఆకర్షించబడి. కుష్టరోగులను ద్వేషముతో చూడకుండా, ఏటువంటి ఎదురుచూపు లేకుండా సేవ చేశారు.

నాకు ప్రియమైన ఫ్రెండ్స్ ప్రచారము కొరకు కాదు. క్రీస్తు ప్రేమను బయలుపరచుటకొరకు సత్క్రియలను చెయ్యండి.

**" కాగా మీకు కలిగినవి ధర్మము చేయుడి, అప్పుడు మీ కన్నియు శుద్ధిగా ఉండును." (లూకా 11:41) అని లేఖనము చెప్పుచున్నది. చూడండి, మనము శుద్ధీకరించబడుటకు ఇతరులకు మనము సహాయము చేయవలసియున్నది. పూర్ణ హృదయముతో ఇతరులకు మనము సహాయము చేయుటకు ముందుకు రావలెను. ప్రభువు దానినే ఎదురుచూచుచున్నారు. బీదలకు కనికరించువాడు దేవునికి అప్పిచ్చువాడు అని లేఖనము మనకు చెప్పుచున్నది. యేసు క్రీస్తు పరిశుద్ధాత్మునిచేత నింపబడునప్పుడు ఆయన సత్క్రియలను, మనకు చేసెను (అపో. 10:38) అని వ్రాయబడియున్నది. కాబట్టి మనము పరిశుద్ధాత్మచేత నింపబడునప్పుడు సత్క్రియను చేయుటకు నడిపించబడెదము. తీసుకొనుటకన్నా ఇచ్చుటలోనే ఎక్కువ సంతోషము. ఈ నెలలో మనము trendను మార్చబోవుచున్నాము. సత్క్రియను ప్రచారము కొరకు కాకుండా, సత్క్రియను ఇతరుల క్షేమముకొరకు చేయుటకొరకు...!**

మరలా రాబోవు నెల కలుసుకొందాం ఫ్రెండ్స్.